క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ: దామరచర్ల మండలం తిమ్మాపురం 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులు జరుగుతున్నందున తిమ్మాపురం ఫీడర్, కల్లెపల్లి ఫీడర్, పడమటితండా ఫీడర్, సంతినగర్ లిఫ్ట్ ఫీడర్ల కింద ఉన్న గ్రామాలకు సోమవారం ఉదయం 6.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అబ్దుల్లా హబీబ్ ఆదివారం తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

రంజాన్ కిట్ల పంపిణీ



రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న హమీద్ షేక్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఆదివారం పేద ముస్లింలకు ప్రముఖ వ్యాపారవేత్త చిన్ని శ్రీనివాస్ సహకారంతో హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారవేత్త ఆర్థిక సహకారంతో పేద ముస్లింలకు ఈ రంజాన్ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

ఘనంగా హోలీ సంబరాలు



వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని గౌరికొండతండాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే హోలీ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలతో హోలీ ఆడారు. వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి, సిరాజ్‌ఖాన్, కృష్ణ, శివ పాల్గొన్నారు.

మెటీరియల్ నగదును జమచేయాలి



రైతులతో మాట్లాడుతున్న కంబాలపల్లి ఆనంద్

పెద్దఅడిశర్లపల్లి : ఉపాధిహామీ పనుల నుంచి రైతులకు అందించే మెటీరియల్ పేమెంట్‌ను రైతు ఖాతాలోకి నేరుగా జమచేయాలి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అధికారులను కోరారు. ఆదివారం మండలంలోని వద్దిపట్ల, పడమటితండా గ్రామాల్లో సీపీఎం పోరుబాటలో భాగంగా గ్రామ సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రైతులు సాగుచేసుకుంటున్న భూములకు అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య, చందూనాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవాలను ఆదుకోవాలి



మాట్లాడుతున్న ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్

వేములపల్లి(మాడ్గులపల్లి): వేసవికాలంలో మూగజీవాలు ఇబ్బందులు పడకుండా ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు మంచి నీటితొట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నట్టల నివారణ మందులు పంపిణీ చేయకపోవడంతో గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో సైదులుయాదవ్, వెంకన్న, నాగరాజు, బోయిన శంకర్, దుర్గయ్య, గంగరాజు, వెంకన్న, కొండయ్య, శంకర్, మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

దేవరకొండ : పట్టణంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి చిత్తనూరి పద్మజ–రంగయ్య దంపతులు ఆదివారం రూ.21వేల116 నగదు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడారు. భవన నిర్మాణానికి సహకరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పంగునూరి లింగయ్య, దామోదర్‌రెడ్డి, యూసుఫ్ షరీఫ్, యాదగిరి, కోటయ్య, బుచ్చయ్య, లోకేష్, తదితరులున్నారు.

డిండి పీహెచ్‌సీలో వసతులేవీ?

- అరకొరగా గదులు, టాయిలెట్లు
- సిబ్బంది కొరతతో అందని వైద్యం
- రోగులకు తప్పని ఇబ్బందులు
- పట్టింపు లేని అధికారులు



డిండిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

డిండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో ఈ పీహెచ్‌సీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. సమస్యలను పరిష్కరించి సౌకర్యాలు కల్పించాలని కొన్నేళ్ల నుంచి ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేకుండా పోయిందని మండల ప్రజలు అంటున్నారు. ఈ ఆసుపత్రిలో డిండి మండలంతోపాటు పక్కనే ఉన్న నాగర్‌కర్నూల్ జిల్లాలోని వంగూరు, ఉప్పునుంతల మండలాల నుంచి నిత్యం వైద్యసేవలు పొందేందుకు రోగులు వస్తుంటారు. అయినప్పటికీ సరైన వసతులతోపాటు సరిపడా సిబ్బంది లేక వైద్యసేవలు ఆలస్యంగా అందుతున్నాయని రోగులు ఆరోపిస్తున్నారు.

వైద్య సిబ్బంది కొరత

డిండి పీహెచ్‌సీలో సిబ్బంది కొరత వేధిస్తోంది. రెండు వైద్యులు పోస్టులు ఉన్నా ప్రస్తుతం ఒక్కరే పనిచేస్తున్నారు. దీంతో రోగులకు సకాలంలో సరైన వైద్యసేవలు అందడం లేదు. అలాగే మండలంలో 22 మంది ఏఎన్‌ఎంలకుగాను 11 మందే ఉన్నారు. మిగతా 11 ఖాళీగా ఉంటున్నాయి. ఇక, స్టాఫ్‌నర్స్‌లు ముగ్గురికి ఒక్కరే ఉన్నారు. సూపర్‌వైజర్ రెండు పోస్టులు ఖాళీగా ఉండగా, ఇద్దరు ఫార్మాసిస్ట్‌లకు ఒక్కరే ఉన్నారు. ఆశ నోడల్ అధికారితోపాటు ఇద్దరు వాచ్‌మెన్‌లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది కన్నా ఖాళీల సంఖ్య ఎక్కువగా ఉండడంతో రోగులకు వైద్యసేవలు సరిగ్గా అందడం లేదు.

తాగునీరూ కరువే..

పీహెచ్‌సీలో తాగునీటి బోరు లేక పోవడంతో వారంలో రెండు రోజులు మాత్రమే సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడడంతో పీహెచ్‌సీకి వచ్చే రోగులకు తాగునీరు కరువైంది. దీంతో ప్రస్తుతం వేసవి కాలం కావడంతో తాగునీటికి రోగులు అవస్థలు పడుతున్నారు. నిత్యం పీహెచ్‌సీకి వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా గదులు, టాయిలెట్స్ లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



డిండి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సమస్యలు తిష్టవేయడంతో రోగులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. సమస్యలను పరిష్కరించడంతోపాటు సిబ్బంది కొరతను తీర్చాలని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– ఎస్.శైలి, డిండి పీహెచ్‌సీ వైద్యాధికారి

వైద్యం అందడం లేదు



పీహెచ్‌సీలో సిబ్బంది కొరత కారణంగా మండల ప్రజలకు సకాలంలో వైద్యం అందడం లేదు. తాగునీరు కూడా కరువు కావడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– ఎంఏ.సలీం, డిండి

ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

శ్రీసీతారామాంజనేయస్వామి వారి కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మట్టపల్లి సైదయ్యయాదవ్, చిట్టిబాబునాయక్, జొన్నలగడ్డ రంగారెడ్డి, చౌగాని భిక్షంగౌడ్, పీసీకే.ప్రసాద్, గిరి, మల్లయ్య, కంపసాటి శ్రీనివాస్, మధుసూదన్, సాగర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి



మాట్లాడుతున్న బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఎర్రబోతు పద్మ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. రైతులు వరినాట్లు పెట్టినప్పటికి వాతావరణం అనుకూలించడం లేదన్నారు. ఈ నెల 18న దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లిలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు హాజరవుతున్నారని అన్నారు. మహాసభలో గువ్వల వెంకటయ్య, కట్ట ఇద్దయ్య, బంటు బుచ్చయ్య, బంటు రాజేశ్వరీ, మట్టయ్య, దుర్గమ్మ, షమీం, కృష్ణయ్య, అంజమ్మ, సైదమ్మ, నీలమ్మ, రాములు తదితరులున్నారు.

నాట్కో క్యాజువల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి



సీఐటీయూ సభ్యత్వం నమోదు చేయిస్తున్న అవుత సైదులు

నాగార్జునసాగర్ : స్థానిక నాట్కో ఫార్మా కంపెనీలో 10 ఏళ్లుగా పనిచేస్తున్న క్యాజువల్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అవుత సైదులు, జిల్లా నాయకుడు బషీర్ డిమాండ్ చేశారు. ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని సీఐటీయూ కార్యాలయంలో నాట్కో ఫార్మా కంపెనీ పర్మనెంట్, క్యాజువల్ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. మూడు సంవత్సరాల సర్వీస్ కలిగిన కంట్రాక్టు, క్యాజువల్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. రెగ్యులర్ కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్‌ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ యాజమాన్యాలకు కొమ్ముకాస్తోందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, రాము, జటావత్ శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు



హాలియాలో : పోరుబాట సర్వే చేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి అవుతా సైదులు

త్రిపురారం : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని త్రిపురారం మండల సీపీఎం కార్యదర్శి దైద శ్రీను అన్నారు. ఆదివారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండలంలోని కంపాసాగర్ గ్రామంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దైద శ్రీను మాట్లాడారు. ముకుందాపురం నుంచి కంపాసాగర్ వరకు రోడ్డు అధ్వానంగా తయారైందని, వెంటనే పరిశీలించి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు వెంకన్న, వల్లపు వెంకటయ్య, కందిమళ్ల వీరారెడ్డి, ఆలంపల్లి మంగమ్మ, చంద్రకళ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

హాలియా : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని సీపీఎం మండల కార్యదర్శి అవుతా సైదులు అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలోని సాయి ప్రతాప్ నగర్‌లో నిర్వహించిన సీపీఎం పోరుబాట సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి విఫలమైందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ.2500, పెన్షన్ రూ.4000 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణాల్లో, గ్రామాల్లోని సమస్యలపై పోరుబాట సర్వేలో గడపగడపకూ తిరుగుతూ అధ్యయనం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకన్న, నాయకులు కాట్నం వెంకటయ్య, సంజీవ పాల్గొన్నారు.

ధాన్యానికి బోనస్ చెల్లించాలి

మిర్యాలగూడ: రైతులకు వానాకాలంలో పండించిన ధాన్యానికి బోనస్ చెల్లించాలని సీపీఎం దామరచర్ల మండల కార్యదర్శి బైరం దయానంద్ కోరారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై సర్వే చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతుభరోసా డబ్బులు కొంతమంది రైతులకే పడ్డాయని, అదేవిధంగా రైతు రుణమాఫీ సైతం కొంతమంది రైతులకు వర్తింపజేశారని పేర్కొన్నారు. పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించాలన్నారు. కార్యక్రమంలో షేక్ సుభాని, శాంతమ్మ, రాంరెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.



సర్వేచేస్తున్న సీపీఎం నాయకులు

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేఎల్ఎన్ జూనియర్ కళాశాల చైర్మన్ హన్మంతరెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ప్రజలు చలి వేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కేఎల్ఎన్ కళాశాల చైర్మన్ తుమ్మలపల్లి హన్మంతరెడ్డి కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో శివాజీ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివిధ పనుల నిమిత్తం గ్రామీణ ప్రజలు పట్టణానికి వస్తుంటారని అలాంటి వారి దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దేశ సేవ చేస్తున్న ఈదులగూడెం వాసి సందీప్‌ను అభినందించారు. ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పగడాల క్రాంతికుమార్, కందాల వంశీ, జన్నపాల శ్రీకాంత్, వంశీ, నాగరాజు, మధు, సాయి, శివ, సుబ్బు పాల్గొన్నారు.

శంకర్ నాయక్ ఎంపికపై సంబరాలు

మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌ను అధిష్టానం ప్రకటించడంపై ఆదివారం దామరచర్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

అడవిదేవులపల్లి : డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడాన్ని హర్షిస్తూ ఆదివారం రాత్రి మండల కేంద్రంలో బాణాసంచాలు పేల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హరీష్, హనుమయ్య, రాంమ్మూర్తి, అశోక్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



దామరచర్లలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



అడవిదేవులపల్లిలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు

సీఐగా బాధ్యతల స్వీకరణ



సీఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న పీఎన్‌డీ ప్రసాద్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్ సీఐగా ఆదివారం పసుపులేటి నాగ దుర్గా ప్రసాద్(పీఎన్‌డీ ప్రసాద్) బాధ్యతలను స్వీకరించారు. మొదటి పోస్టింగ్ వాడపల్లి కాగా ఆ తరువాత కట్టంగూర్, నల్లగొండ వన్ టౌన్, చిట్యాల, నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్‌ఐగా పని చేశారు. ఆ తరువాత సీఐగా పదోన్నతి పొందిన తరువాత నల్గొండ టూ టౌన్, శాలి గౌరారం రూరల్, కోదాడ రూరల్ లో పనిచేసి మొగల్‌పురాకు బదిలీ అయ్యారు. ఇక అక్కడి నుంచి బదిలీపై మిర్యాలగూడ రూరల్ సీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రూరల్ సర్కిల్ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులు సమాచారం ఇవ్వాలని కోరారు. మిర్యాలగూడ రూరల్ -2 ఎస్‌ఐ చల్లా వెంకటేశ్వర్లు, మాడ్గులపల్లి ఎస్‌ఐ కృష్ణయ్య, మిర్యాలగూడ రూరల్-3 ఎస్‌ఐ సైదులు, ఏఎస్‌ఐ ఉమాపతిరావు కలిసి సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

కోతుల బెడద నుంచి రక్షించాలి



మాట్లాడుతున్న గ్రామస్తులు

వేములపల్లి(మాడ్గులపల్లి) : మాడ్గులపల్లి మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామంలో కోతుల బెడద నుంచి తమను రక్షించాలని గ్రామస్తులు కోరారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. గతంలో తమ గ్రామంలో కోతులను తరిమివేయడానికి కొండముచ్చును తీసుకొస్తే అది ప్రజలను కరిచి గాయపరచడంతో దాన్ని గ్రామం నుంచి తరలించామన్నారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో కోతుల బెడద నివారించాలని కోరారు. కార్యక్రమంలో పోరెడ్డి అప్పారెడ్డి, రంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సైదిరెడ్డి, నర్సిరెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



బహుమతులు అందిస్తున్న నర్సింహారెడ్డి

దేవరకొండ : దేవరకొండ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. రెండు రోజులుగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువకేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారులకు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

కిశోర్‌కుమార్‌కు డాక్టరేట్

నల్లగొండ టౌన్: నల్లగొండకు చెందిన ఆర్మ్‌డు రిజర్వుడు ఇన్‌స్పెక్టర్ పల్లె కిశోర్‌కుమార్‌కు న్యూఢిల్లీలోని గ్లోబల్ ఉమెన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం తమిళనాడులోని ఊటీలో జరిగిన కార్యక్రమంలో కిశోర్‌కుమార్‌కు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె.వెంకటేశన్, డాక్టర్ జయా మహేష్, రిటైర్డు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రలు డాక్టరేట్ అందజేశారు. కిశోర్‌కుమార్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు కరోనా సమయంలో కరోనాతో మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం, కళా రంగానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందజేసింది. కార్యక్రమంలో డాక్టర్ పి.మాన్యువల్, డాక్టర్ అరిఫ్‌ఉద్దీన్, ఆర్.గణేశ్, సుకుమార్, రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే దేశ సౌభాగ్యం



మహిళలను సన్మానిస్తున్న పోకల వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ టౌన్ : మహిళా సాధికారతతోనే దేశ సౌభాగ్యం సాధ్యమని న్యాయవాది, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సత్కరించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికలు విద్యార్థి దశ నుంచే ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గిరిజన వసతి గృహం వార్డెన్ సంధ్యారాణి, హాస్టల్ సిబ్బందిని సత్కరించారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌజింగ్ బోర్డులో గల నేతాజీ మెమోరియల్ స్కూల్‌లో 1990–91 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీపతి శ్రీనివాస్–వరలక్ష్మి, రఘునాథం, చంద్రశేఖర్, రామచంద్రారావు, శంకర్, జగదీశ్వర్, విద్యాసాగర్, రవి, విజయ్, శ్రీని వాస్, కుమార్, పరశురాం, రవి, వినయ్, నాగేంద్ర ప్రసాద్, అదృష్టరావు, చంద్రశేఖర్, మంజుల, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, సునిత, మల్లేశ్వరీ, లక్ష్మి, నాగలక్ష్మి, నీరజ, గౌరీ శంకర్ తదితరులున్నారు.

త్రిపురారం : నీలాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–1996 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధురస్మృతులను తలచుకొని సంతోషంగా గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవి, నాగయ్య, జానిమియా, సాగర్ రావు, సూర్యనారాయణ రెడ్డి, గంగాధర్‌రావు, పూర్వ విద్యార్థులు సింహాద్రి, అశోక్, నాగిరెడ్డి, హుస్సేన్, సైదులు, దమయంతి, పుష్పలత, సుమలత, జ్యోతి, సాయిలు, భిక్షం, సుధారాణి, శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని గడియాగౌరారంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2005–06 బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 19ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు యాదయ్య, రవికుమార్, మండల విద్యాధికారి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవూర : పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1997–98 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక స్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకొని బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, న ర్సిరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి, విజయ్‌రెడ్డి, సమ్మోహన్, రాంభిక్షం, నాగేశ్వరావు, స్వామి, హరీష్, సుధాకర్‌రెడ్డి, యశోద, పద్మ పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : నేతాజీ మెమోరియల్ స్కూల్‌లో..



పెద్దవూర : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1997-98 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు



త్రిపురారం : నీలాయిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు